క్లుప్తంగా

సమ్మె విజయవంతం చేయాలి



దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

మిర్యాలగూడ : ఈనెల 16న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్ అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో, ప్రత్యేక అధికారి తహసీల్దార్‌కు ఆయన కార్మికులతో కలిసి సమ్మె నోటీసు అందజేసి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. వెంటనే కార్మికుల హక్కులను కేంద్రం నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, ఎస్‌కె.జహీర్, ఎస్‌కె.సుబాని, సైదులు తదితరులు ఉన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత



బాధితుడికి సెల్‌ఫోన్ అందజేస్తున్న ఎస్‌ఐ

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన సుంకర కరుణాకర్ 20 రోజుల కిందట మిర్యాలగూడకు వెళ్తుండగా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ విషయంపై అడవిదేవులపల్లి పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను రికవరి చేసి బాధితుడికి ఎస్‌ఐ హరిబాబు అప్పగించారు.రూ.25వేల విలువైన సెల్‌ఫోన్ దొరకడంతో బాధితుడు పోలీసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చింతపల్లి : 61ఏళ్లు పైబడిన వీఆర్‌ఏల వారసులకు జీఓ నంబర్ 81, 85 ప్రకారం నియామక ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ శనివారం కొండమల్లేపల్లి తహసీల్దార్ దివ్యారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వయస్సు పైబడిన వీఆర్‌ఏలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నందున త్వరగా వారి వారసులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రామకృష్ణ, మహమూద్, జానయ్య, నగేశ్, సైదులు తదితరులున్నారు.

గ్రామాలను సందర్శించిన ప్రత్యేక అధికారి



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తుండగా పరిశీలిస్తున్న ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని యాద్గార్‌పల్లి, కాల్వపల్లి, కాల్వపల్లి తండా గ్రామ పంచాయతీలను శనివారం ప్రత్యేక అధికారిగా నియమితులైన ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి సందర్శించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ఆశా వర్కర్లు పోలియో వ్యాక్సిన్ చిన్నపిల్లలకు ఇచ్చే తీరును పరిశీలించిన అనంతరం యాద్గార్‌పల్లి గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాలు అందించి పలు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీఓను పంచాయతీ సిబ్బంది సన్మానించారు. గ్రామపంచాయితీ కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్

నల్లగొండటౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కేంద్ర బడ్జెట్ పేదల బడ్జెట్ కాదని, కేవలం కార్పొరేట్లకు ఉపయోగపడే విధంగా ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు పండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి ఆరోపించారు. శనివారం నల్లగొండలోని సుభాష్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాలను దహనం చేసి మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పినప్పటికీ వాస్తవ కేటాయింపులో చేయలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు గంజి మురళి, దండంపల్లి సత్తయ్య, వెంకన్న, భిక్షం, జిల్లా అంజయ్య, మల్లయ్య, విష్ణుమూర్తి, యాదయ్య, జానయ్య, రాములు, వెంకన్న, శివ, శ్రీరంగం, శివమ్మ పాల్గొన్నారు.

నల్లచౌట చెరువు నిండేదెలా..

- కెనాల్ నుంచి ఫీడర్ చానెల్ లేక ఇబ్బందులు
- గతంలో పంటకాలువల ద్వారా చెరువులోకి నీరు
- చెరువు నింపేందుకు అనుమతి కోరిన ఇరిగేషన్ అధికారులు
- ఈనెల 9 వరకు కెనాల్‌కు నీటి విడుదల



నిడమనూరు చెరువులో అడుగంటిన నీరు



చెరువు అలుగుకు దూరంగా నీరు

నిడమనూరు : నిడమనూరు నల్లచౌట చెరువు ఎప్పుడూ లేని విధంగా ఫిబ్రవరికి ముందే జనవరి నెలలోనే నిండుకున్నది. గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు దశాబ్దం పాటు తాగునీరు అందించిన చెరువు. నిడమనూరు, శాఖాపురం, నర్సింహులగూడెం, రాజన్నగూడెం రైతుల పొలాలకు రెండు పంటలకు సాగు నీరు అందించిన చెరువు ఇది. కానీ నిడమనూరు చెరువును తాగునీటికి పరిమితం చేయడంతో రెండో పంటకు నీటి విడుదల లేకుండా పోయింది. చెరువు విస్తీర్ణం 350ఎకరాల్లో ఉండగా ఆయకట్టు 400 ఎకరాల వరకు ఉన్నది.

ఫీడర్ చానెల్ ఏదీ..

నిడమనూరు చెరువు ద్వారా తాగునీటి పథకాలు అమలు చేసేటప్పుడు సాగర్ ఎడమకాల్వకు విడుదలైన నీరు నర్సింహులగూడెం, గుంటుకగూడెం మైనర్, పంట కాలువల ద్వారా చెరువు నిండేది. అది కూడా చాలా రోజుల పాటు నీరు రావాల్సి వచ్చేది. ప్రస్తుతం సాగుకు నీరు విడుదల చేయక పోవడంతో చెరువులోకి నీరు చేరడం లేదు. ఎడమ కాల్వ సమీపంలోనే ఉన్నా చెరువు నిండానికి నేరుగా ఫీడర్ చానెల్ లేకపోవడం దురదృష్టంగా చెప్పుకుంటున్నారు. సాగర్ ఎడమకాల్వ ద్వారా ఖమ్మంలోని పాలేరు రిజర్వాయర్‌కు నీటిని తరలిస్తున్నారు. అదికూడా వారం పది రోజుల పాటే కావడం గమనార్హం. ఎడమకాల్వ నుంచి చెరువులోకి ఫీడర్ చానెల్ లేకపోవడం వల్ల చెరువును నింపే అవకావం కూడా లేకుండా పోయింది. చెరువులోకి నీటి విడుదల చేయాలంటే నర్సింహులగూడెం, గూంటుకగూడెం మైనర్ ద్వారా మాత్రమే చేయాల్సి ఉంటుంది. మైనర్ ద్వారా నీటిని విడుదల చేసిన ఉన్న తక్కువ రోజుల్లో చెరువు పూర్తిగా నిండడం కష్టం. చెరువును నింపితే ఆయకట్టులోని రైతులు బోర్లు, బావుల కింద వేసిన వరి పంటకు నీరు అందే అవకాశం ఉన్నది.

చెరువు నింపడానికి అనుమతి కోరాం



చెరువు నింపడం కోసం ప్రభుత్వాన్ని అనుమతి కోరడం జరిగింది. ఈనెల 9వరకు పాలేరుకు నీరు విడుదల కానున్నది. శనివారం అనుమతి కోరుతూ ప్రతిపాదన చేశాం. అనుమతి రాగానే నర్సింహులగూడెం, గుంటుకగూడెం మైనర్ల ద్వారా చెరువును కృష్ణా జలాలను అవకాశం ఉన్నంత నింపుతాం.

– శ్రీనివాస్, డీఈ , ఇరిగేషన్ నిడమనూరు

చట్టపరంగా దత్తత ఇవ్వాలి

పెద్దవూర : పిల్లలను చట్టపరంగా దత్తత ఇవ్వాలి తప్ప తల్లిదండ్రులు ఇవ్వడాన్ని చట్టం ఒప్పుకోదని ఐసీడీఎస్ చలకుర్తి సెక్టార్ సూపర్‌వైజర్ గౌసియా బేగం అన్నారు. శనివారం మండలంలోని పొట్టివానితండా అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. శిశు విక్రయాలు, బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు, ఆడపిల్లల అక్రమ రవాణా చట్టరీత్యా నేరమన్నారు. బాలికా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బాలలకు ఏదైనా ఆపద ఉంటే 1098, 100, 181 ఉచిత టోల్ ఫ్రీ నంబర్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆడపిల్లలకు 18, మగపిల్లలకు 21 సంవత్సరాలు నిండితేనే వివాహాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమావత్ శారద, పార్వతి, ఆయాలు దర్జీ, కంసాని, ఆశాలు సరోజ తదితరులు పాల్గొన్నారు.



పొట్టివానితండాలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ గౌసియాబేగం

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

నాగార్జునసాగర్ : గర్భిణులు, బాలింతలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడంతోనే ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తెలిపారు. ఐసీడీఎస్ అనుములు ప్రాజెక్టు ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలోని నాలుగో అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ గౌస్యబేగం మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు పరిశుభ్రత ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త శారదాదేవి, ఆయా సుజాతదేవి, పాల్గొన్నారు.

రేపు బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

మిర్యాలగూడ : పట్టణంలోని నందిపాడు టీఎస్‌ఆర్ గార్డెన్స్‌లో సోమవారం బీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంతోపాటు సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పుస్తక సమీక్ష పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్ : వురిమళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పుస్తక సమీక్ష పోటీల్లో మిర్యాలగూడ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఆ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని మేఘన, తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని కె. మహేశ్వరీలు బహుమతులు సాధించారు. త్వరలో నిర్వహించన సభలో వారికి నగదు బహుమతులు అందజేయనున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావులు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పుస్తక సమీక్ష పోటీల్లో ప్రతిభాను కనబరిచిన విద్యార్థినులు మాట్లాడుతూ తమను సమీక్ష రచనలో ఎంతో ప్రొత్సహించిన తెలుగు ఉపాధ్యాయురాలు, రచయిత డాక్టర్ ఉప్పల పద్మకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. విజయకుమారీ, ఉపాధ్యాయులు హాబీబా, శ్రీనివాస్‌రెడ్డి, సుకన్య, జ్యోతి, నల్లగొండ జిల్లాకు చెందిన సృజన సాహితి అధ్యక్షులు పెరుమళ్ల ఆనంద్, రచయితలు వాణి, గంగావతి, మాదగాని శంకరయ్య, పడిగపాటి నర్సింహ్మ, శేఖర్‌రెడ్డి, విజయ అభినందించారు.

ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు అభినందనీయం



ప్రజలకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు



క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పేదలకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం రోటరీ గ్లోబల్ విజార్డ్స్, రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ సహకారంతో పట్టణంలోని మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో పేదలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో 350 మంది ప్రజలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎండీ మహమూద్‌అలీ, కళాశాల డైరెక్టర్ షహలాబుతుల్, డాక్టర్ సుమయబుతుల్, శివశంకర్, సురేస్, నంబూరి వెంకటరాజు, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వాణి, వైద్య శిబిరం కోఆర్డినేటర్ కరుణాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే

పట్టణంలోని హౌసింగ్‌బోర్డు క్లియో స్పోర్ట్స్‌లో శనివారం క్రీడా పోటీలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి లోను కాకుండా అప్పుడప్పుడు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నట్లయితే మానసిక ఉల్లాసానికి దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంఈఓ బాలాజీనాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ తనిఖీ

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల గురుకుల కళాశాల, సాయి ప్రకర్ష, శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ ద్వితీయ సంవత్సర ప్రాక్టికల్స్‌ను శనివారం డీఈసీ సభ్యులు వి.భానునాయక్, కె.నరేంద్రకుమార్, ఎండీ ఇస్మాయిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాక్టికల్స్ నిర్వాహణను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సీఎస్ దుండిగళ్ల అశోక్, డిఓ మర్రి వెఎంకటయ్య, మధుసూదన్, కృష్ణ, నరేశ్, ఏవో ఎర్రమద గోవర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.



ప్రాక్టికల్స్‌ను తనిఖీ చేస్తున్న డీఈసీ సభ్యులు

వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్రం

మిర్యాలగూడ అర్బన్ : వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే విధంగా బడ్జెట్ ఉందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వరులు అన్నారు. శనివారం బడ్జెట్‌పై నిరసన తెలిపిన అనంతరం వారు మాట్లాడుతూ.. 2024–25 కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.2,22,281 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంగా కేటాయించింది రూ. 1,17,528,79 కోట్లు మాత్రమే అని అన్నారు. వ్యసాయాభివృద్ధికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆర్థిక మంత్రి పదే పదే బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పినా వాస్తవ బడ్జట్‌లో కేటాయింపులు చేయకపోగా కార్పొరేట్లకు వ్యవసాయాన్ని కట్టబెట్టేందుకు పూనుకుందని విమర్శించారు. దేశానికి అవసమైన ఎరువులలో 60శాతం, పోటాష్ వంద శాతం ఇతర దేశాల నుంచి దిగుమతులు చేసుకుంటున్నారని, ఎరువుల ధరలు పెరిగిపోగా లక్షకోట్లు తగ్గించి ఎరువులు అందుబాటులోకి తెచ్చామని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, పాల్వాయి రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఊర్మిల, కోటిరెడ్డి, చౌగాని వెంకన్న, రామారావు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

ఎల్‌కే అద్వానీని కలిసిన దేవ్‌సింగ్‌నాయక్ రాథోడ్



అద్వానీతో కలిసి దేవ్‌సింగ్ నాయక్ రాథోడ్

హాలియా : బీజేపీ అగ్రనేత లాల్‌కృష్ణ అద్వానీని ఢిల్లీలోని వారి నివాసంలో శనివారం అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామానికి చెందిన అటల్ ఫౌండేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు కె దేవ్‌సింగ్‌నాయక్ రాథోడ్ కలిశారు. భారత ప్రభుత్వం అద్వానీకి భారతరత్న ప్రకటించడంపై ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

అద్వానీకి భారతరత్న ప్రకటనపై హర్షం

డిండి : భారత దేశ మాజీ ఉప ప్రధాని ఎల్‌కె అద్వానీకి భారతరత్న అవార్డు అందిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపై బీజేపీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఆ పార్టీ దేవరకొండ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏటీ.కృష్ణ, మండలాధ్యక్షుడు వనం నరేందర్‌రెడ్డి, డిండి పట్టణ అధ్యక్షుడు గాయాల రాఘవేందర్, సాయి, అంజి, రేణయ్య, అమృత్ తదితరులున్నారు.

బీసీ కులగణనపై బీజేపీ వైఖరిని వెల్లడించాలి

మిర్యాలగూడ టౌన్ : బీజేపీ ప్రభుత్వం సమగ్ర బీసీ కుల గణనపై స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక హాస్టల్‌లో ఈ నెల 8, 9వ తేదీల్లో నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి, కుమ్మరికుంట్ల సుధాకర్, భూపతి నరేష్, రాంబాబు యాదవ్, గోపి, వంశీ, శివ, మురళి, రవితేజ, సందీప్, నాగరాజు, శ్రీను, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో మోసం చేస్తున్న కాంగ్రెస్

నల్లగొండ టూటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలని చెప్పి ప్రజలను మోసం చేసిందని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఆరోపించారు. శనివారం నల్లగొండలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు బంధు ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని, రుణమాఫీ 9వ తేదీన చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు వాటి గురించి స్పందించడం లేదన్నారు. అయోధ్యకు ఇప్పటి వరకు 1314 మంది టికెట్ రిజర్వు చేసుకున్నట్లు తెలిపారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మిర్యాలగూడ టౌన్: స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బంగారుగడ్డ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు తరగతిలోకి వెళ్లి విద్యాబోధన చేశారు. ప్రిన్సిపాల్ సెక్రటరీగా శ్యాం, కలెక్టర్‌గా చరణ్‌తేజ, జాయింట్ కలెక్టర్‌గా ఇలియాజ్, సీఈఓగా బిందు, ఎంఈఓగా పావని, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మహేశ్వరీ, డీఈఓగా జానీబాబా, డిప్యూటీ డీఈఓగా కీర్తన, ఉపాధ్యాయులుగా శిరిష, అఖిలేష్, మనిస్వాతిక్, మణిమాలలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపాధ్యాయులు కోటయ్య, వీరనారాయణ, రాంసింగ్, వీరరాఘవులు, ఇందుమణి, యల్లమ్మ, రజని, పారిజాత, విజయలక్ష్మి, షమీమ్‌అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని వీర్లపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఆజోతు శంకర్ మాట్లాడుతూ చిన్నారులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా ఆయా పాత్రలను పోషించి అలరించారన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నసీమున్నీసాబేగం, హరిత తదితరులు ఉన్నారు.



వీర్లపాలెం ప్రాథమిక పాఠశాలలో..

కాంగ్రెస్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా రూప



రూపకు నియామకపత్రం అందజేస్తున్న మాధవి

నల్లగొండ: కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా దుబ్బ రూపను నియామకమయ్యారు. ఈమేరకు శనివారం స్థానికంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గోపగాని మాధవి నియామకపత్రం అందజేశారు.

ఎస్‌ఎఫ్‌ఐ గర్ల్స్ కన్వెన్షన్ కరపత్రం ఆవిష్కరణ



హాలియా : కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు



డిండి : కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

హాలియా : ఈనెల 10, 11వ తేదీల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే తెంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ సభను విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ సాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ పిలుపు నిచ్చారు. శనివారం హాలియా పట్టణంలోని ఆల్ఫా జూనియర్ కళాశాల్లో విద్యార్థులతో కలిసి ఆయన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో జరిగే ఈ కన్వెన్షన్ సభకు అఖిల భారత గర్ల్స్ కన్వీనర్ దిప్తితాదార్‌తో పాటు సుమారు 300మంది అన్ని యూనివర్సిటీల సబ్ కమిటీల సభ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సభలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, సుదీర్ఘంగా చర్చించి అనేక అంశాలపై తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణను వెల్లడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జగదీష్, నవీన్, ఖమ్మంపాటి సాయి, సౌజన్య, కల్పన, రాధిక, అంజలి, స్వాతి, కావ్య, మాదవి తదితరులు ఉన్నారు.

డిండి : ఈనెల 10, 11వ తేదీల్లో జిల్లా కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌కు సంబంధించిన కరపత్రాలను శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం దేవరకొండ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్‌నాయక్, బుడిగ వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల గర్ల్స్ కమిటీ సభ్యులు దీపిక, శ్రావణీ, నందిని, అనూష, నిర్మల, రాజేశ్వరి, నిఖిత పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఈ నెల 10, 11తేదీల్లో నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యురాలు ప్రసన్న అన్నారు. శనివారం పట్టణంలోని బీసీ హాస్టల్లో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థినులపై జరిగే దాడులు అరికట్టేందుకు ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు చేపట్టడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి సైదానాయక్, నాయకులు జగన్, వీరన్న, రమేష్, నగపుష్ప, ఆదిలక్ష్మి, దివ్య ప్రసన్న, పాల్గొన్నారు.

టైం స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్



వంటకాలను తిలకిస్తున్న పాఠశాల డైరెక్టర్

హాలియా : పట్టణంలో టైం స్కూల్‌లో శనివారం విద్యార్థులు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భారతీయ సంప్రదాయాన్ని తెలిపే విధంగా విద్యార్థులు తయారు చేసిన అనేక రకాల వంటకాలు చూపరులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచ ఏసిన వంటకాల స్టాల్స్‌ను పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ కత్తి కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

మిర్యాలగూడ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకుగాను పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను అధికారులు వేగవంతం చేయాలని ఆర్డీఓ బి. చెన్నయ్య అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టభద్రులను చైతన్య పరిచి ఓటు నమోదు చేసుకునేలా కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలన్నారు. సమావేశంలో ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య

సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

నల్లగొండటౌన్: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ఆరోపించారు. ఈనెల 16న కార్మికుల దేశవ్యాప్త సమ్మె నేపథ్యంలో యూనియన్ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణికి శనివారం సమ్మె నోటీసు అందజేశారు. సమ్మెలో అంగన్‌వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో దండంపల్లి సత్తయ్య, అద్దంకి నరసింహ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, పాదూరి లక్ష్మి, రేణుక, పద్మ పాల్గొన్నారు.

బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

కొండమల్లేపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంఈఎఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వస్కుల సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం దేవరకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మందకృష్ణ ఆధ్వర్యంలో పని చేయాలని కోరారు. అనంతరం నూతనగా ఎన్నికైన టీఎస్‌జీఓ డివిజన్ కమిటి అధ్యక్షుడు దాసరి రుణదేవి, ప్రధాన కార్యదర్శి సోమపంగు మధు, ఉపాధ్యక్షురాలు పల్లేటి సరస్వతి, ఎంఈఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పులికంటి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు ముడి అంజయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, చాట్ల ఇద్దయ్య, శ్రీరాములు, పొట్ట రాములు, నల్ల నర్సింహ, గాదేపాక జగదీశ్వర్, మద్దిమడుగు క్రాంతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ